మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

శనివారం 15 ఫిబ్రవరి 2025 పేజీలు 8

# హైదరాబాదు నగరంలా పాలమూరు

## - మహానగరోత్సవంలో ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డి









**పాలమూరు మేజర్‌న్యూస్:** హైదరాబాదు నగరంలా మహబూబ్నగర్ పట్టణాన్ని తీర్చిదిద్దబోతున్నామని ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం శిల్పారామంలో ఏర్పాటు చేసిన మన మహబూబ్‌నగర్ మహానగర ఉత్సవం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహబూబ్‌గర్ పట్టణాన్ని కార్పొరేషన్‌గా ఏర్పాటు అవుతున్న సందర్భంలో ఉత్సవాలు ఏర్పాటు చేశామ న్నారు. హైదరాబాద్ నగర్‌లా అభివృద్ధి చేసేందుకు కృషి చేయబోతున్నామని ప్రజలంతా సహకరించాల న్నారు. చెత్తను బహిరంగ స్థలాల్లో, వీధుల్లో రోడ్లమీద పడేయకుండా చెత్తను సేకరించే మున్సి పల్ వాహనాలకు అందజేయాలని సూచించారు. స్వచ్ నగరం, స్వచ్ తెలంగాణ సాధన దిశలో పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దాలన్నారు. నీటిని వృధా చేయిద్దని పొదుపుగా వాడాలని, వాహనాలను రోడ్లపై కాకుండా, ప్రజలకు ఇబ్బంది కలగకుండా పార్కింగ్ చేయాలని కోరారు. ప్రజలంతా చట్ట బద్ధంగా, బాధ్యతగా నడుచుకోవాలని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేసిన సందర్భంగా ప్రజలతరపున

# రోడ్డు వెడల్పు పనుల్లో నష్టం కలిగించొద్దు : కలెక్టర్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలో జరిగేరోడ్డు వెడల్పు పనులలో గృహ యజమానులకు నష్టం కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ మీటింగ్ హల్ లో కోస్గి రోడ్డు వెడల్పు పనులపై తహసీల్దార్ మున్సిపల్ అధికారులు ఇళ్లు, వ్యాపార సముదా యాలు కోల్పోయే వారితో డిస్ట్రిక్ట్ లెవెల్ నెగోషియేషన్ సమావేశం నిర్వహించారు. దాదాపు (40) మంది హాజరు అయ్యారు.ఈ సందర్భంగా రూ.4200 స్క్వేర్ యాడ్ ప్రకారం రెసిడెన్షియల్ ప్లాట్స్‌కు, రూ. 11,600 కమర్షియల్ షాప్ లకు నష్టపరిహారం ఇవ్వటానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఈ సందర్భంగా 188 మందికి గాను, 165 మంది ప్రభుత్వం చెల్లించే నష్టప రిహారం తీసుకొనుటకు సమ్మతి తెలిపినారు. ఈ సమావే శంలో అదనపు కలెక్టర్ బెన్ షాలం, ఆర్అండ్‌బి ఎస్సీ ఆర్డీవో రామచంద్ర, తహసీల్దార్, బక్క శ్రీనివాస్, నాగ రాజు కమిషనర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

## - నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** శుక్రవారం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పీఎం శ్రీ పథకం కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి పనుల ప్రారంభానికి విడుదలైన మొదటి విడత నిధులపై జిల్లాల కలెక్టర్లతో హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ యోగితా రానా. నాగర్ కర్నూల్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి హాజరైన బాదావత్ సంతోష్, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ, పీఎం శ్రీ పథకం కింద అభివృద్ధి పనుల కోసం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన మొదటి విడత నిధులను త్వరగా వినియోగించి, ఎంపికైన పాఠశాలల్లో వారం రోజుల వ్యవధిలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు అవసరమైన మౌలిక వసతులు, స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, లైబ్రరీలు, ల్యాబ్‌లు, క్రీడా సౌకర్యాలు, తాగునీటి సదుపాయాలు కల్పించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ,%ొా%. జిల్లాలోని పాఠశాలల అభివృద్ధికి పీఎం శ్రీ నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో పీఎం శ్రీ పథకానికి ఎంపికైన 27 పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, గార్డెనింగ్, విద్యుత్ శక్తి సౌకర్యం, లైబ్రరీ , పరిసరాల పరిశుభ్రత, అంశాల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని త్వరిత గతినపూర్తి చేయాలని , వీటి అభివృద్ధికి మొత్తం రూ.3.89 కోట్లు విడుదల అయ్యాయని, ఈ నిధులను పూర్తిగా వినియోగించి, పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక వసతులను అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. పీఎం శ్రీ పథకం ద్వారా స్మార్ట్ క్లాస్‌లు, ల్యాబ్‌లు, గ్రీన్ ఎనర్జీ ఆధారిత విద్యుత్ సరఫరా, పరిశుభ్రత, మంచినీటి వసతులు తదితర అభివృద్ధి కార్యక్రమాలు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎంపికైన 27 పాఠశాలల్లో అభివృద్ధి పనులను ప్రారంభించి నిధులను వెంటనే ఖర్చు చేసేలా చర్యలు చేపట్టాలని డీఈఓ రమేష్ కుమార్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రెండో విడత నిధులకు సంబంధించిన వివరాలను ఏప్పటికప్పుడు ఆన్లైన్ లో సమర్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో మొదటి విడతలో 27 పాఠశాలలు ఎంపిక కాబడిన వాటి అభివృద్ధి పనుల వివరాలను ఎప్పటికప్పుడు సమర్పించాలని, పీఎం శ్రీ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి జిల్లా విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. అభివృద్ధి పనుల ఆలస్యం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్లు, సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, సమగ్ర శిక్ష అభియాన్ గణాంక అధికారి మధుసూదన్ రెడ్డి, సమగ్ర శిక్ష ప్లానింగ్ కోఆర్డినేటర్ నూరుద్దీన్ పాల్గొన్నారు.

# ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి
- కొల్లూరు నుంచి దేపల్లె వరకు 4కోట్ల15లక్షలతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన
- ఇందిరమ్మ నమూన ఇళ్లుకు భూమి పూజ



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొల్లూరు గ్రామం నుండి దేపల్లెను కలుపుతూ4 కోట్ల 15లక్షలతో వేస్తున్న బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన,మండల కేంద్రంలో ఇందిరమ్మ నమూన ఇళ్లుకు భూమి పూజను శుక్రవారం జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ,తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా పైలెట్ ప్రాజెక్టుగా దేపల్లెనీ ఎంపిక చేయడం జరిగిందన్నారు, దేపల్లె'107'ఇందిరమ్మ ఇండ్ల వచ్చాయని, ప్రతి పేదవానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

మిగతా 2లో

# సౌకర్యాలు .. లేకున్నా డబ్బులు కట్టాల్సిందే...?

- ఉదయపు నడకకు ఉపయోగపడని వనపర్తి ఏకో పార్క్...! - శిథిలావస్థకు చేరుకున్న మిని జిమ్ పరికరాలు
- మెడికల్ కళాశాల వైపు పెబ్బేరు రోడ్డు వెంట వాకింగ్ చేస్తున్న పట్టణ ప్రజలు..
- గతంలో రోడ్ల వెంట నడుస్తూ ప్రమాదాల బారిన పడిన మార్నింగ్ వాకర్స్...!



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** వనపర్తి పట్టణానికి సమీపంలో ఉన్న ఎకో పార్కు పూర్తిగా కమర్షియల్ అయిపోయింది.. ఒకప్పుడు ఏకో పార్కు ఇక్కడ ఉండడం.. ఇంత పెద్ద మొత్తంలో ప్రభుత్వ ఫారెస్ట్ ఉండటం మా అదృష్టంగా భావిస్తున్నామని చెప్పుకున్నా వనపర్తి పట్టణ ప్రజలు ఇప్పుడు ఆ పార్కు పేరు ఎత్తగానే ముక్కు విరుస్తున్నారు... గతంలో ఉదయం ఐదున్నర గంటల నుండి 8:30 గంటల వరకు ఉదయం నడకకు వచ్చే పట్టణ ప్రజలు ఎలాంటి రుసుము చెల్లించేవారు కాదు.. కానీ ప్రస్తుతం మార్నింగ్ వాక్ కు వచ్చే వారు ప్రతినెల 150 రూపాయలు చెల్లించాలని నిబంధనలు అమలు చేయడంతో పట్టణ ప్రజలు ఎవరు కూడా పార్కులోకి మార్నింగ్ వాక్ కు వెళ్లడం లేదు.. దీంతో పార్కు వేలవేల పోతుంది ఇది ఇలా ఉంటే ప్రతినెల 150 రూపాయలు చెల్లించి పార్కులోకి మార్నింగ్ వాక్ కోసం వెళ్లే వారు కూడా ఇక్కడ సౌకర్యాలు లేక ఫారెస్ట్ అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు మినీ జిమ్ లో జిమ్ము పరికరాలు పూర్తిగా పాడై పని చేయకపోవడంతో మినీ జిమ్ కూడా మార్నింగ్ వాకర్స్ కు ఎంత మాత్రం ఉపయోగపడటం లేదు.. ప్రతినెల క్రమం తప్పకుండా 150 రూపాయల మంత్లీ పాస్ తీసుకోవాలని ఫ్లెక్సీ ఏర్పాటు చేయడంతో చాలామంది పట్టణ ప్రజలు పార్కులోకి మార్నింగ్ వాక్ కోసం రాకుండా మెడికల్ కళాశాల వైపు పెబ్బేరు బీ టీ రోడ్డు వెంట మార్నింగ్ వాక్ కు వెళ్లడంతో ఉదయం పుటా రోడ్డు వెంట వచ్చే వాహనాలతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందో నని పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ అధికారులు స్పందించి ఎకో పార్కులో ప్రతినెలా డబ్బులు చెల్లించే విధంగా ఉన్న నిబంధనలను తొలగించాలని అలాగే మినీ జిమ్‌లో ఉన్న జిమ్ము పరికరాలకు రిపేరు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.





## హైదరాబాదు నగరంలా పాలమూరు

(మొదటి పేజీ తరువాయి)



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్య వాదములు తెలిపారు. ఉత్సవాలు విజయవం తంగా ఏర్పాటు చేసిన కలెక్టర్ విజయెందిరా



బోయి, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డిని, అధికారులు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. కూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ గౌడ్ పాల్గొన్నారు

## ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

దేపల్లె గ్రామం నుండి కొల్లూరు వరకు బీటీ రోడ్డు మంజూరుచేసి, శంకుస్థాపన చేశానని అన్నారు.పోమాల్ గ్రామంలో అండర్ డ్రైనేజీ పనులు కూడా త్వరలోనే ప్రారంభిస్తామని,తహసిల్దార్ శ్రీనివాస్ మండలంలో ఎక్కడైనా ఐదు ఎకరాల స్థలం కేటాయిస్తే మినీ క్రికెట్ స్టేడియాన్ని మండలానికి తీసుకొస్తానని తెలిపారు.మండలంలోని యన్మన్ గండ్ల,నవాబుపేట్ చెరువులకు వాకింగ్ ట్రాక్స్ తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని,నవాబుపేట్ మండలం పెద్ద మండలం మరిన్ని నిధులు తీసుకొచ్చి మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని,నా ఈ జీవితం ప్రజాసేవకే అంకితమని,జడ్చర్ల నియోజకవర్గానికి అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే నా లక్ష్యంఅని, ప్రజల ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని పేర్కొంటూ, ధర్పల్లిలో పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామచంద్రయ్య,ఏఎంసి చైర్మన్ హరలింగం, పిఏసిఎస్ చైర్మన్ మాడేమోని నరసింహులు, మైసమ్మ ఆలయ కమిటీ జగన్మోహన్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు దేపల్లె వెంకటేష్ గౌడ్, కారుకొండ భూపాల్ రెడ్డి, కొల్లూరు ఖాజా, వాసు యాదవ్, కొండల్, నవాజ్ రెడ్డి, సురేష్, అంజి యాదవ్, శివకుమార్, రాములు యాదవ్, రమేష్ గౌడ్, రవీందర్ రెడ్డి, శ్రీహరి, నరేష్, ప్రేమ్ చంద్, మచ్చెందర్, తిరుపతయ్య, శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి, శ్రీ గోదా దేవి అమ్మవారికి కిరీటాలు, అభయ హస్తాలు, పాదాలు, బహుకరణ

### - వ్యాపారవేత్త మిడిదొడ్డి శ్రీనివాసులు కుటుంబ సభ్యులు





**మిడ్జిల్ మేజర్‌న్యూస్:** మిడ్జిల్ మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ పద్మావతి సమేత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో కిరీటాలు, అభయ హస్తాలు, పాదాలు, బహుకరించిన మిడిదొడ్డి శ్రీనివాసులు వారి కుటుంబ సభ్యులు దేవతలకి బహుకరించడం జరిగినది. అమ్మవారి సన్నిధిలో ఆభరణాలకు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి పంచామృతములతో సంప్రోక్ష నిర్వహించి మంగళ హారతులు నిర్వహించి అమ్మవార్లకు అలంకరించి తీర్థ ప్రసాదములు స్వీకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు ,పెద్దలు ,భక్తులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవు

### - సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవని సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున తెలిపారు. శుక్రవారం నాగర్‌కర్నూలు ఎస్పీ ఆదేశాల మేరకు దుందుభి వాగు శివారులోని ఎల్లికట్ట, రఘుపతి పేట గ్రామాలలో అక్రమంగా ఇసుక తరలింపు జరగకుండా వాగులను పరిశీలించారు, అక్రమంగా ఎవరైనా ఇసుక రవాణా చేస్తే ఆయా గ్రామాల ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు, పోలీసులకు సహకరిస్తే ఇసుక అక్రమ రవాణాను అరికట్టవచ్చని సీఐ పేర్కొన్నారు, అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సిఐ నాగార్జున హెచ్చరించారు, ఆయన వెంట కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి, తెలకపల్లి ఎస్సై, ఏఎస్ఐ హనుమంత్ రెడ్డి తదితరులు ఉన్నారు

## ఫిబ్రవరి 14 వ్యాలంటైన్స్ డే కాదు పుల్వామా అమరవీరుల దినోత్సవం బజరంగ్ దళ్



**వనపర్తి టౌన్ మేజర్‌న్యూస్:** ఈరోజు వనపర్తి జిల్లా బజరంగ్దళ్ ఆధ్వర్యంలో వాలంటైన్స్ డే ప్రేమికుల రోజు పేరుతో విచ్చలవిడిగా జరుగుతున్న వికృత చేష్టలకు వ్యతిరేకంగా, విదేశాల నుండి వచ్చిన విష సంస్కృతికి వ్యతిరేకంగా మన సంస్కృతి, సాంప్రదాయాలకు పూర్తిగా వ్యతిరేకమైన ఈ పద్ధతులను విడనాడాలని హిందూ సమాజానికి పిలుపునిస్తూ సరిగ్గా 6 సంవత్సరాల క్రితం ఫిబ్రవరి 14 ఇదేరోజున తమ విధి నిర్వహణలో, పూల్వామాలో 40 మందికి పైగా వీర జవానులు ఉగ్రదాడిలో అమరులు అయ్యారని, ఇంకా అలాంటి వేలమంది వీరులు పుట్టిన ఈ దేశంలో, ఈ నేలలో సంస్కృతి వ్యతిరేక కార్యకలాపాలు చేయడాన్ని ఖండిస్తూ, యావత్ హిందూ సమాజం వ్యతిరేకించాలని బజరంగ్దల్ వనపర్తి జిల్లా కార్యకర్తలు జిల్లా కేంద్రంలోని శివాజీ చౌరస్తా నందు దిష్టిబొమ్మను తగులబెట్టి బ్యాన్ వాలెంటైన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్దల్, దుర్గావాహిని కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## గుండెపోటుకు గురైన జర్నలిస్టు బిసన్న

### - రూ : 7500 ఆర్థిక సాయం అందజేసిన పెబ్బేరు జర్నలిస్టులు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** పెబ్బేరు కు చెందిన నేడు జర్నలిస్టు బిసన్న గుండె పోటుకుగురై వనపర్తి ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతు న్నాడు. పెబ్బేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాలవర్ధన్, సహచర జర్నలిస్టు మిత్రులు శుక్రవారం వనపర్తి ఏరియా హాస్పిటల్ లో బిసన్న ను పరామర్శించడం జరిగింది. ఆసుపత్రి సూపరింటెండెంట్ రంగారావు ఆధ్వర్యంలో పెబ్బేరు ప్రెస్ క్లబ్లో జర్నలిస్ట్ ల ద్వారా సేకరించిన రూ.7500 లను శుక్రవారం ఆయనకు అందజేయడం జరిగింది. కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ అధ్యక్షులు బాలవర్ధన్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పరుశరామ్, ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్ గౌడ్, సంయుక్త కార్యదర్శి రాజేంద్రప్రసాద్, జర్నలిస్టు మిత్రుడు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మహా భోగ్ భండారో విజయవంతం చేయండి



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ 286వ జయంతి సందర్భంగా నేడు జడ్చర్లలో మహార్యాలి.. మహా భోగ్ భండారో నిర్వహిస్తున్నట్టు సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవ కమిటీ నాయకులు వడిత్యా రమేష్ నాయక్, కౌన్సిలర్ చైతన్య చౌహన్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు గోపాల్ నాయక్ తెలిపారు. ఉదయం 9:00గంటలకు జడ్చర్ల సిగ్నల్ గడ్డ నుంచి మహా ర్యాలీ ప్రారంభం కానుందనీ, మధ్యాహ్నం 12:30 గంటలకు బంగారాల గుట్ట, శంకరాయపల్లి తండా, జడ్చర్ల వద్ద మహా బోగ్ భండారో కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అందుకు సంబంధించి పూర్తి ఏర్పాట్లు చేస్తున్నట్టు పేర్కొన్నారు. జడ్చర్ల నియోజకవర్గ పరిధిలోని ప్రజా ప్రతినిధులు, ఉద్యోగ,ఉపాధ్యాయులు, విద్యార్థులు,సకల జనులందరు పాల్గొని విజయవంత చేయాలని పిలుపునిచ్చారు.

## కాకతీయ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**మఖ్తల్ మేజర్ న్యూస్** పట్టణంలోని కాకతీయ పాఠశాలలో శుక్రవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ గా అలేఖ్య, డీఈవో గా జశ్వంత్, ఎంఈవో గా మహిన్, ప్రిన్సిపాల్ గా నవ్య శ్రీ, కరస్పాండెంట్ గా విజయ సింహ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ... ఒకరోజు బోధన నిర్వహించడంతో ఉపాధ్యాయ వృత్తిలోని గొప్పతనం తెలిసిందని అన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జైపాల్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## పుల్వామా అమర వీర జవాన్లకు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నివాళులు



**వనపర్తి టౌన్ మేజర్‌న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ ) వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో జె ఎన్ టీ ఎచ్ కళాశాలలో 2019 పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన వీర జవాన్లకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ అర్జున్ సాతర్ల మాట్లాడుతూ, ఫిబ్రవరి 14, 2019న జమ్మూ-కాశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో జరిగిన ఆత్మాహుతి దాడిలో 40 మంది సీఆర్ పీఫ్ జవాన్లు వీర మరణం చెందారని తెలిపారు. ఈ దాడికి పాకిస్తాన్‌కు చెందిన జైష్-ఎ-మొహమ్మద్ ఉగ్రవాద సంస్థ బాధ్యత వహించిందని, ఫలితంగా భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగాయని గుర్తుచేశారు. దేశాన్ని ప్రేమించే ప్రతి భారతీయుడు సైనికుల త్యాగాలను స్మరించుకుని, దేశ భద్రతకు మద్దతుగా నిలవాలని సూచించారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్ఞానేశ్వర్, బాలు, బంటీ, వంశి తదితరులు పాల్గొన్నారు. అమర జవాన్ల స్మారకంగా మౌన ప్రణామం పాటించి, వారి త్యాగాలను గౌరవించారు.

## జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయించాలని కలెక్టర్ కు వినతి



**పాలమూరు మేజర్ న్యూస్ :** జనాభా దామాషా నిష్పత్తిలో బిసి లకు బడ్జెట్ కేటాయిం చాలని జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ విజేంద్ర బోయి కు బిసి జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి నెలలో ప్రవేశపెట్టే వార్షిక బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు జనాభా దామాషా నిష్పత్తిన బడ్జెట్‌లో 50 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని, బిసి ఉప ప్రణాళిక ఏర్పాటు చేసి ప్రతి వార్షిక బడ్జెట్ లో అదనంగా 20వేల కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం గత సంవత్సరం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌లో 20వేల కోట్ల బడ్జెట్ కేటాయించ కుండ విస్మరించిందన్నారు. ఈ వార్షిక బడ్జెట్ లో వాటితో కలిపి, బిసిలకు 40వేల కోట్ల బడ్జెట్ కేటాయించి బిసి సామాజిక వర్గానికి చెందిన నిరుద్యోగులకు,చేతివృత్తిదారులకు ఉపాధి కల్పించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాకే ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో బిసి జాగృతి సేన కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్, నాయకులు గొడుగు నర్సిములు, జిల్లా నాయకులు గోపాల్, వెంకటేష్, రాజు పాల్గొన్నారు

## తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలి : పిడిఎస్‌యూ డిమాండ్



**కోస్గి మేజర్ న్యూస్:** విద్యా రంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే విద్యాశాఖ మంత్రి ని నియమించాలని పిడిఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి గౌస్ డిమాండ్ చేశారు.శుక్రవారం కోస్గి మండల కేంద్రంలోని ఎస్ ఆర్ వి డిగ్రీ కళాశాల, గుండుమాల్ జూనియర్ కాలేజీ లో వివిధ హైస్కూల్లో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గౌస్ మాట్లాడారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్న విద్యా శాఖ మంత్రి నీ ఏర్పాటు చెయ్యకపోవడం పట్ల విద్యారంగం నష్ట పోతుందని అన్నారు. రాబోయే బడ్జెట్ లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించి, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్, ఫిజరియంబర్స్ మెంట్, విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో పీడీ ఎస్ యూ జిల్లా నాయకులు సాగర్, కోస్గి మండలం నాయకులు, నర్సింహా, అంజి, నవనీత, కవిత, భాస్కర్, విజయ్, నందిని,తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ భవనం త్వరగా పూర్తి చేయాలి



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** నిర్మాణంలో ఉన్న జడ్చర్ల మున్సిపాలిటీ నూతన భవనాన్ని త్వరగా పూర్తిచేయాలని కమిషనర్ లక్ష్మారెడ్డితో పాటు పలువురు కౌన్సిలర్లు కాంట్రాక్టర్ను కోరారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు కాంట్రాక్టర్ తో మాట్లాడి త్వరలోనే పూర్తయ్యేటట్లు చేయాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రమేష్, చైతన్య చౌహాన్, రఘురాం గౌడ్, కుమ్మరి రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నిత్యానందం, బుక్క వెంకటేశం, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కోనేటి నరసింహులు,వెంకటేష్,శ్యామ్, కృష్ణారెడ్డి, కాంట్రాక్టర్ నాగిరెడ్డి పాల్గొన్నారు.

## విద్యుత్తు వినియోగదారుల సమావేశంలో 11 దరఖాస్తులు



**పాలమూరు మేజర్న్యూస్:** విద్యుత్ శాఖ ఎస్ ఈ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విద్యుత్తు వినియోగదారుల సమావేశంలో ఆయా సమస్యలపై మొత్తం 11 దరఖాస్తులు అందినట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు. సమావేశంలో ముఖ్య అతిథులుగా విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక చైర్మన్, సీజీఎం లు పి నాగేశ్వరరావు రామాంజనాయక్ పాల్గొన్నారు. లైన్ షిఫ్టింగ్ చేయాలని, గృహజ్యోతి పథకం అమలు కావడం లేదని తదితర ఫిర్యాదులు చేసిన వినియోగదారుల సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్తు వినియోగదారుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో వేదిక ఇండిపెండెంట్ మెంబర్ వెంకట్, విద్యుత్ శాఖ ఎస్ఈ పి.వి.రమేష్, డిఈటి నవీన్ కుమార్, ఆపరేషన్ డీఈ, జడ్చర్ల డిఈలు లక్ష్మణ్ నాయక్ చంద్రమౌళి ఏవో వెంకటేశ్వర్లు, బీచుపల్లి, విద్యుత్ వినియోగదారులు, ఫిర్యాదుదారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అక్షయపాత్రను పరిశీలించిన ఢిల్లీ బృందం



**నవాబుపేట్ మేజర్న్యూస్:** మండల కేంద్రంలోని అక్షయపాత్ర పాఠశాల విద్యార్థుల కోసం నిర్వహించే మిడ్ డే మీల్స్,కిచెన్ షెడ్ ను ఢిల్లీ బృందము శుక్రవారం తనిఖీ చేయడం జరిగింది.అక్షయపాత్ర నిర్వాహకులను అడిగి వివరాలను తెలుసుకోవడం జరిగింది.మొత్తం జిల్లాలోని ఎన్ని మండలాలకు,ఎన్ని పాఠశాలలకు, ఎంత మంది విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అందిస్తున్నారని, విద్యార్థులకు వస్తువుల నాణ్యత ఏ విధంగా ఉంది శుభ్రత ఏ విధంగా పాటిస్తున్నారు, మొదలైన అంశాలను పరిశీలించి తృప్తి చెందడం జరిగింది. ఈతనిఖీలో ఢిల్లీ బృందము మౌనిక సెక్షన్ ఆఫీసర్,మినిస్ట్రీ ఆఫ్ రైల్వేస్,ఎం.డి మతుల్లా సెక్షన్ ఆఫీసర్ మినిస్ట్రీ ఆఫ్ రైల్వేస్,సోనీ కుమారి సెక్షన్ ఆఫీసర్ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్,సిఆర్పి జనార్దన్,మూసాపేట్ మండల టీచర్ సురేష్ పాల్గొనడం జరిగింది.

# ఐనోల్‌లో మేలు జాతి దూడల ప్రదర్శన

## - జిల్లా పశువైద్య పశుసంవర్ధక శాఖ అధికారి జి వి రమేష్



**అచ్చంపేట అర్బన్ మేజర్న్యూస్:** అచ్చంపేట మండలం ఐనోల్ ప్రాథమిక పశువైద్య కేంద్రంలో కృత్రిమ గర్భధారణ ద్వారా పశువులకు జన్మించిన మేలు జాతి దూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ శిబిరానికి జిల్లా పశువైద్య పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి వి రమేష్ హాజరయ్యారు ఈ శిబిరంలో 43 ముర్రా,9 ఒంగోలు జాతి దూడలను ప్రదర్శించారు. రైతులను ఉద్దేశించి డాక్టర్ రమేష్ మాట్లాడుతూ ఇంటిలో పుట్టిన దూడలను శాస్త్రీయ పద్ధతిలో పోషించినట్లైతే అవి ఆరోగ్యంగా పెరిగి పెద్దవై మంచి పాడి పశువులగా వృద్ధిచెందుతాయన్నారు. దూడలు పుట్టిన వెంటనే ముక్కు రంధ్రాలను శుభ్రం చేయాలి, బొడ్డు కత్తిరించి టించర్ అద్దాలి, పుట్టిన ఒక గంట లోపు ముర్రుపాలు తగినంతగా త్రాపించలి. పుట్టిన 10 వ రోజు మొదటిసారి నట్టల మందు త్రాపించలి తదుపరి ప్రతి 21 రోజులకు ఒక్కసారి 3 నెలల వరకు త్రాపించలి. దూడకు ప్రతిరోజూ దాని శరీర బరువును బట్టి ఉదయం , సాయింత్రం పాలు త్రాపించలి. దూడలకు 4 నెలల వయస్సులో గాలికుంటు వ్యాధి,తదుపరి గొంతు వాపు, జబ్బవాపు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి. చిన్న వయస్సు లో దూడల పోషణ యెడల శ్రద్ధ చూపించిన యెడల అవి పెరిగి మంచి పాడి పశువుల గా వృదిచెందుతాయి .ఈ శిబిరంలో 60 దూడలకు నట్టల నివారణ మందులు త్రగించటం జరిగింది కార్యక్రమంలో ఐనోల్ పశువైద్య అధికారి డాక్టర్ సుష్మ. కుమార్ , 92 మంది రైతులు పాల్గొన్నారు

# ఎరుకల గిరిజనులు ఏకతాటిపై నిలబడినప్పుడే ప్రగతి

## - ఎరుకల గిరిజనులు ఐక్యంగా ఉన్నప్పుడే రాజ్యాధికారం సాధ్యం
## - ఏకలవ్య గ్లోబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉల్లంగోండ్ల రాజు



**లింగాల,మేజర్ న్యూస్:** అణగారి పోతున్న ఎరుకల గిరిజనులంతా ఏకతాటిపై నిలబడినప్పుడే సమాజంలో అభివృద్ధి పథంలో ముందుకు సాగగలరని ఏకలవ్య గ్లోబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉల్లంగోండ్ల రాజు అన్నారు. శుక్రవారం దారారం గ్రామంలో ఏకలవ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరుకల జాతి ఆరాధ్య దైవం, స్ఫూర్తి ప్రదాత ఏకలవ్యుడు విలువిద్య పట్ల అంకితభావం కలిగి ఉండడం వల్లనే గురువు లేకపోయినా బంకమట్టితో గురువు బొమ్మను తయారుచేసి స్వతహాగా విలువిద్యలో నైపుణ్యం సాధించాడని కొనియాడారు. మహాభారతంలో ద్రోణాచార్యుడి పట్ల గురుభక్తి చాటుకుంటూ తన బొటనవేలు సమర్పించి చరిత్రలో నిలిచిన గొప్ప ఔన్నత్యం కలిగిన వీరుడని అన్నారు. సమకాలిన కాలంలో గిరిజన హక్కులకు చిహ్నంగా మారిన ఏకలవ్యుడు జాతికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన జీవితం భవిష్యత్తరాలకు ఆదర్శనీయమని అన్నారు. ప్రతి ఏడాది ఏకలవ్య విగ్రహావిష్కరణ దినోత్సవాన్ని గొప్పగా జరుపుకోవడం హర్షనీయమని అన్నారు. ప్రభుత్వాలు మారుతున్న ఎరుకల తెగలో ఎలాంటి మార్పు లేక అనేక రంగాలలో వెనుకబడి ఉన్నారని పేదరికంతో తగ్గుతున్నాయని అన్నారు.వెనకబాటుతనానికి చదువుకోకపోవడమే కారణమని, తమ పిల్లలను చదివించి మంచి భవిష్యత్తుకు పునాది వేయాలని కోరారు. సమస్యల పరిష్కారంకు ఎరుకల గిరిజనులు అంతా రాజకీయాలకతీతంగా ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నిరక్షరాస్యత వల్లనే ఎరుకల కులస్తుల అభివృద్ధికి నోచుకోవడం లేదని అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా చైతన్యవంతులు కావాలని అన్నారు.ఎరుకల జాతి ఐక్యంగా ఉన్నప్పుడే రాజ్యాధికారం సాధ్యమని అన్నారు. ప్రభుత్వం ఎరుకల స్థితిగతులను గుర్తించి సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య సంఘ అధ్యక్షులు విజయ్, ఉపాధ్యక్షులు హనుమంతు, కార్యదర్శుల నాగరాజు, పర్వతాలు, కాశన్న ,సలేశ్వరం, హుస్సేన్, శ్రీశైలం ,ఉద్యోగస్తులు శివయ్య,వెంకటయ్య, పర్వతాలు, ముత్యాలు, శ్రీనివాసులు, తిరుపతయ్య, శంకర్, నాగేశ్వరరావు ,శ్రీనివాస్, పవన్, అశోక్ ,సంతోష్, రాంబాబు యువకులు శివ శ్రీకాంత్,మోహన్, భాస్కర్, బాలస్వామి, నరేష్, జనార్ధన్ సాయిబాబా తదితరులు పాల్గొన్నారు

## పీఎం శ్రీ పథకం కింద మంజూరైన నిధులను ఈనెల 20వ తేదీలోపు వంద శాతం ఖర్చు చేయాలి

## - కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్ లో విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ద్వారా జిల్లాకు మంజూరు అయిన పి.యం శ్రీ (%గ్రామీ=×%) , సర్వ శిక్ష అభియాన్ కింద మంజూరు అయిన నిధులను ఫిబ్రవరి 20లోగా వంద శాతం ఖర్చు చేసిన నివేదికలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సెక్రటరీ ఎడ్యుకేషన్ డా. యోగితా రాణా శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్లు, విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కేంద్ర ప్రభుత్వ నిధుల వినియోగం పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా సెక్రటరీ ఏడ్యూకేషన్ డా .యోగిత రానా మాట్లాడుతూ పిఎం శ్రీ, సర్వ శిక్ష అభియాన్ కింద ప్రతి సంవత్సరం పాఠశాలల్లో మౌలిక వసతులు , క్షేత్రస్థాయి పరిశీలనల కొరకు విడతల వారీగా నిధులు విడుదల చేస్తుందని, కానీ చాలా జిల్లాలో 50 శాతం సైతం ఖర్చు చేయడం లేదని చెప్పారు. నిధులు ఖర్చు చేసి యూటిలైజేశన్ సర్టిఫికెట్ పంపిస్తే తిరిగి నిధులు విడుదల చేస్తారని తెలిపారు. అనంతరం కలెక్టర్ సమీక్ష నిర్వహిస్తూ గ్రీన్ స్కూల్, ఆత్మ రక్షణ, క్షేత్ర స్థాయి పరిశీలన, మౌలిక సదుపాయాలు, స్పోర్ట్స్, సైన్స్ బడ్జెట్ తదితర విభాగాలకు లక్షల్లో నిధులు విడుదల చేయడం జరిగిందని వాటి ఖర్చులు మాత్రం జరగటం లేదన్నారు. ఫిబ్రవరి, 20 లోపు నిధులు అన్ని ఖర్చు చేయాలని యం. ఈ. ఓ లు, పి.యం. శ్రీ ప్రదానోపాధ్యాయులను ఆదేశించారు. పి.యం. శ్రీ కింద జిల్లాలో (6) ప్రాథమిక పాఠశాలలు, 15 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. పి.యం శ్రీ పాఠశాలలు వారం రోజుల్లో నిధులు ఖర్చు చేసి నివేదిక ఇవ్వాలని, ఆపార్ నమోదు సైతం త్వరగా పూర్తి చేయాలని యం. ఈ. ఓ లను ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, జిల్లా విద్యా శాఖ అధికారి అబ్దుల్ ఘనీ, మండల విద్యా అధికారులు, పి.యం శ్రీ ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ రాజ్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రవణకు ఉపయోగించే ట్రాక్టర్లకు ఇన్సూరెన్స్, డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్సులు తప్పనిసరిగా కలిగి ఉండాలి

### - అగ్రికల్చర్ అనుమతులు ఉన్న ట్రాక్టర్లను కమర్షియల్ గా ఉపయోగిస్తే చర్యలు తప్పవు - జిల్లా రవాణా అధికారి మానస



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఇసుక రవాణాకు ఉపయోగించే ట్రాక్టర్లకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ అలాగే డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్స్ లు కలిగి ఉండాలని వనపర్తి జిల్లా రవాణా అధికారి వి మానస సూచించారు శుక్రవారం వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని శాఖాపూర్ ఇసుక రీచ్ నుంచి ఇసుక లోడుతో వనపర్తి కి వెళ్తున్న 7 ట్రాక్టర్లను జిల్లా రవాణా శాఖ అధికారి బి మానస అదుపులోకి తీసుకున్నారు శుక్రవారం సాధారణ తనిఖీల్లో భాగంగా లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాలు లేని ట్రాక్టర్లను పట్టుకున్నారు. ఈసందర్భంగా డిటిఓ బి మానస మాట్లాడుతూ అగ్రికల్చర్ కు వినియోగించాల్సిన ట్రాక్టర్లను ఇసుక రవాణా కోసం కమర్షియల్ గా వాడుతున్నారని, ఫిట్ నెస్ సర్టిఫికెట్ లేనివి, డ్రైవింగ్ లైసెన్స్ లేనివి, పర్మిట్ లేనివి, ఇన్సూరెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నట్లు ఆమె తెలిపారు. అందులో 7 ట్రాక్టర్లపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు

## ఆస్పత్రిలో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ కార్మికుల వేతనాలు వెంటనే ఇవ్వాలి

### - సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్



**మక్తల్ మేజర్ న్యూస్:** పట్టణ కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రి లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికుల ఐదు నెలల బకాయి వేతనాలు వెంటనే ఇవ్వాలని సంబంధిత డాక్టర్ శిల్పకి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఆయన మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో జీవనం కొనసాగిస్తున్న కార్మికులకు వేతనాలు ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందని కార్మికులకు కనీస వేతనాలు 26,000 ఇవ్వాలని, పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కార్మికులకు డ్రెస్ కోడ్ బ్లౌజులు ఇవ్వాలని గోవింద్ రాజ్ డిమాండ్ చేశారు. బకాయి వేతనాలు ఇవ్వని పక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన లు చేపడతామని తెలియజేశారు మధు, భీమ్, బాలరాజ్, పవన్, నరేష్, మహబూబ్, జమ్ములమ్మ, సంధ్య, లక్ష్మి, నర్మద, జమ్మలమ్మ, తిప్పమ్మ, వి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి 10 లక్షల చెక్కు అందజేత



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల మండలం ఉదండాపూర్ గ్రామానికి చెందిన ఆరేళ్ల మల్లయ్య కుటుంబానికి 10 లక్షల చెక్కును గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శుక్రవారం అందజేశారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా మల్లయ్య పొలం సమీపంలో మట్టి తీయడంతో ఏర్పడిన లోతైన గోతుల్లో పెద్ద ఎత్తున నీళ్లు నిలిచాయి. వ్యవసాయ పనుల్లో కుటుంబ సభ్యులు తలమునకలై ఉండగా వారికి చెందిన ఇద్దరు చిన్నారులు(ఒక కూతురు, ఒక కొడుకు) సమీపంలోని ఆ నీటి గుంతల్లో పడి ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది. ఈమేరకు స్పందించిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి తక్షణసాయంగా రూ.10వేలు తన అన్న దుష్యంత్ రెడ్డి ద్వారా అందజేయించడంతో పాటు ప్రాజెక్టు కాంట్రాక్టర్ తో మాట్లాడి ఎక్కువ మొత్తంలో పరిహారం అందించేందుకు చొరవ తీసుకున్నారు. ఈ మేరకు దక్కిన రూ .10లక్షల చెక్కును బాధితుడు మల్లయ్యకు అందజేయడంతో పాటు అతని పెద్ద కూతురు భార్గవి పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేయించారు. మల్లయ్యకు సహకరించిన ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు రామాంజనేయులు, అశోక్, దాసు ధన్యవాదాలు తెలిపారు.

## కార్యకర్తలకు అండగా భరోసాను కల్పిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రంలో శుక్రవారం పర్యటించిన స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఇటీవలే నూతనంగా ఏర్పాటు చేసిన మాజీ వార్డ్ మెంబర్ షేక్ ఉస్మాన్ ఇంటర్నెట్, ఐస్క్రీమ్ షాపును సందర్శించారు. ప్రమాదవశాత్తు బైక్ పై నుండి కింద పడి చికిత్స పొందిన యూత్ కాంగ్రెస్ నాయకులు మద్ది లక్ష్మారెడ్డి ని పరామర్శించడం జరిగింది. వేముల మాజీ సర్పంచ్ శంకర్ నాయక్ తండ్రి హర్యా నాయక్ మృతి పట్ల వారి కుటుంబాన్ని పరామర్శించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొంటూ పార్టీ కార్యకర్తలను భరోసా కల్పించారు. పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సగర శంఖారావం సభను విజయవంతం చేయాలి

### - సగర సంఘం మండల అధ్యక్షులు వావిలాల సురేష్ సాగర



**కల్వకుర్తి మేజర్న్యూస్:** నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో ఈ నెల 16న నిర్వహించ తలపెట్టిన సగర (ఉప్పర) శంఖారావం సభను విజయవంతం చేయాలని కల్వకుర్తి సగర సంఘం మండల అధ్యక్షులు వావిలాల సురేష్ సాగర శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సగరులు అన్ని రంగాల్లో వెనుకబడిపోయారని, సగరులందరూ ఇప్పటికైనా మేల్కొని మన హక్కుల కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు, ప్రభుత్వాలు మారుతున్నాయే తప్ప సగరుల తలరాతలు మారుతలేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, జనాభా తమాషా ప్రకారం రాజకీయంగా సముచిత స్థానాలు సగరులకు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు, సగరులందరంఐక్యతగా పోరాడి హక్కులను సాధించుకుందామన్నారు, గ్రామ, గ్రామాన ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో సగర శంఖారావం సభకు తరలివచ్చి సగరుల సత్తా ఏంటో చూపించాలని సురేష్ సగర పిలుపునిచ్చారు.

# సగర ఉప్పరులకు ప్రభుత్వం ఆదుకోవాలి

### - సగర ఉప్పర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలుక సత్యం




**అమరచింత, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో సగర ఉప్పర కులస్తులు దుర్భర జీవితాలను గడుపుతున్నారని సగర ఉప్పర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలుక సత్యం ఆందోళన చెందారు. శుక్రవారం అమరచింత మున్సిపాలిటీ లోని శ్రీ కాళికామాత ఆలయ ఆవరణలో సగర ఉప్పర సంఘం మండల కమిటీ ఎన్నిక సందర్భంగా చిలుక సత్యం, జిల్లా మాజీ అధ్యక్షుడు స్వామి సాగర్, రాజ్ కుమార్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న సగర ఉప్పరుల జీవితాలు ఏ మాత్రం మారడం లేదని విచారం వ్యక్తం చేశారు. సగరులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఆదుకోవాలని ఆయన కోరారు. ఆర్థికంగా రాజకీయంగా ఉప్పరులు పూర్తిగా వెనుకబడిపోయారని ఆయన ఆందోళన చెందారు. సగర ఉప్పరులకు బిసి. డి నుండి బిసి. ఏ లోకి మార్చాలని ప్రభుత్వానికి ఆయన డిమాండ్ చేశారు. అలాగే సగరులకు ప్రత్యేకంగా ప్రభుత్వం సగర ఫెడరేషన్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వానికి కోరారు. జీవో నెంబర్ 59 సవరణ చేసి సాగరులకు రిజర్వేషన్ సంఖ్య పెంచాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సీట్లు సగరులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్మిక సంక్షేమ శాఖలో సగర ఉప్పరులకు ప్రత్యేక స్థానాన్ని కల్పించాలని ఆయన కోరారు. సగర ఉప్పరుల సమస్యల కోసం ఉద్యమం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈనెల సగర ఉప్పరల సమస్యలపై ఈనెల 16న నాగర్ కర్నూల్ జిల్లాలో సగర శంఖారావం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చిలుక సత్యం తెలిపారు. సగర ఉపరులందరూ అట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం సగర ఉప్పర మండల కమిటీని ఎన్నుకున్నారు. సగర ఉప్పర మండల కమిటీ అధ్యక్షులుగా లక్ష్మీనారాయణ, కార్యదర్శిగా రామ్ సాగర్, బాలస్వామి, కోశాధికారిగా సత్యనారాయణ, సహాయ కార్యదర్శిగా యుగంధర్, రామచంద్రి , కమిటీ సభ్యులుగా రామకృష్ణ, పెద్ద అంజి, సుగురు ఆనంద్ లను ఎన్నుకున్నారు.

# పాలమూరు వీరుడు పండుగ సాయన్న ఆశయాలను కొనసాగించాలి

### - శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండారి ప్రకాష్ ముదిరాజ్



**మహబూబ్నగర్ మేజర్ న్యూస్ :** పాలమూరు వీరుడు పండుగ సాయన్న ఆశయాలను కొనసాగిస్తామని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం మహబూబ్నగర్ మం డల పరిధిలోని ధర్మపురం గ్రామంలో పండుగ సాయన్న విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించిన అనంతరం ప్రసంగించారు. వీరుడు పండుగ సాయన్న పేదల కోసం రాబిన్ హుడ్ గా అవతారం ఎత్తి బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవ చేశారని కొనియాడారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ముచ్చటగా ముదిరాజులకు మూడు సీట్లు ఇచ్చి గెలిచిన ఒకే ఒక అభ్యర్థి వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇస్తానని ఇంకా ఊరిస్తోందని దీని భావమేందో తెలంగాణ ముదిరాజులు అర్థం చేసుకోవాలన్నారు.బిసి కులగణలో బీసీలను 20 లక్షలకు పైగా తక్కువ చూసి కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక తప్పిదం చేసిందని రాబోయే రిసర్వ్ అనే తప్పులు సర్దుకుని న్యాయం చేయకపోతే బీసీల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. మహబూబ్నగర్ ఎమ్మెల్యే యన్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రాగానే అందేశ్రీ రచించిన తెలంగాణ రాష్ట్ర గీతంలో పాలమూరు వీరుడు రాబిన్ హుడ్ పండుగ సాయన్న వీర గాధను పొందుపరిచామని, ప్రతి రోజూ ప్రతి పాఠశాలలో ఆయనను స్మరించుకుంటున్నామన్నారు. అంతే కాకుండా తెలంగాణ యుద్ధ వీరుల చరిత్రను ఈ రాష్ట్ర గీతంలో పొందుపరచుకోవడం జరిగిందని, ప్రతి రోజూ మన రాష్ట్రంలోని పాఠశాలల్లో ఆ మహా వీరుల చరిత్రను గుర్తు చేసుకుంటూ వారిని స్ఫూర్తిని పొందుతున్నారని ఆయన స్పష్టం చేశారు. బిసిలకు 42% రిజర్వేషన్ లు కల్పించడానికి మళ్ళీ ఒకసారి కులగణన చేయటాన్ని ఆహ్వానిస్తున్నామని కుల ఘననలో బీసీలకు రాజ్యాంగపరంగా రిజర్వేషన్ బిల్లు కల్పించాలని రిజర్వేషన్ లను కోర్టులు ఆమోదించాలంటే చట్టబద్ధత కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. కాబట్టి గతంలో సర్వేలో ఎవరైనా తమ వివరాలను ఇవ్వకపోయినా ఈసారి సర్వేలో పాల్గొని సర్వేకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బెక్కెం జనార్ధన్ రచించిన పండుగ సాయన్న పుస్తకాన్ని ముఖ్య అతిథులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు ఎన్ పి వెంకటేష్, బెక్కెం జనార్ధన్, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహా సభ జిల్లా అధ్యక్షులు మెట్టుకాడి ప్రభాకర్, టివి కృష్ణ, మైత్రి యాదయ్య, నాగరాజు , లక్ష్మి నారాయణ, ధర్మాపూర్ నర్సింహారెడ్డి, రాజు గౌడ్, చంద్రమౌళి, బోల యాదయ్య, జి.యాదయ్య, తిరుపతయ్య , రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ చిన్నమ్మ, కేంద్ర మాజీ మంత్రి, పద్మ విభూషన్ సుష్మా స్వరాజ్ జయంతి వేడుకలు



**మిడ్జిల్ మేజర్న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జయంతి సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్.. మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం 60 ఏళ్లుగా ప్రసవ వేదన చెందుతోంది. తల్లి గర్భం నుంచి తెలంగాణ బయటకు వచ్చేందుకు నానా యాతన పడుతోంది. ఆ తల్లి పడుతున్న వేదనను అర్థం చేసుకున్నాం. తల్లికి పురుడు పోసి తెలంగాణ పండంటి బిడ్డకు జన్మనిచ్చేందుకు మేమెప్పుడూ అండగా ఉంటాం”అని తెలంగాణ ఉద్యమ సమయంలో ఢిల్లీ నుంచి గల్లీ వేదికల వరకు పదే పదే చెబుతూ రాష్ట్ర ఏర్పాటుకు మొదట నుంచి అండదండగా ఉంటూ వచ్చిన మహిళా నేత సుష్మస్వరాజ్ అని ఆయన అన్నారు. మిడ్జిల్ మండల అధ్యక్షుడు నరేష్ నాయక్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఆమె తన దైన ముద్ర వేశారు. 2014 ఫిబ్రవరి 18న లోక్ సభలో బిల్లుపై చర్చలో ప్రధాన ప్రతిపక్ష నేతగా సుష్మా స్వరాజ్ తెలంగాణ ప్రజల్లో నిలిచిపోతారని ఆయన అన్నారు.ఆమె తెలంగాణ రాష్ట్రానికి, తెలంగాణ ప్రజానీకానికి చేసిన సేవలు మరువలేనివి. అందుకే ఆమెని తెలంగాణ చిన్నమ్మగా పిలుస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు ఆంజనేయులు, లక్ష్మణ్ నాయక్,రాహుల్ నాయక్, అరవింద్, సతీష్ గౌడ్, అరుణ్ కుమార్, సాయి, రజినీకాంత్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాసితులకు బిజెపి అండగా ఉంటుంది

### - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఎడ్ల బాలవర్ధన్ గౌడ్ - నిర్వాసితుల దీక్షలో పాల్గొన్న బిజెపి నాయకులు



**జడ్చర్ల మేజర్ న్యూస్:** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా భూములు కోల్పోయి అన్యాయానికి గురైన వల్లూరు, ఉదండాపూర్ రైతులకు బిజెపి పార్టీ తరపున అండగా ఉంటామని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఎడ్ల బాలవర్ధన్ గౌడ్ అన్నారు. జడ్చర్ల మండలం ఉదండాపూర్ గ్రామంలో ప్రాజెక్టు నిర్వాసితులు తలపెట్టిన నిరాహార దీక్ష శిబిరానికి బిజెపి పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేసింది. స్థానిక బిజెపి నాయకులు దీక్షలో పాల్గొని వారికి సంఘీభావం తెలపారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఎడ్ల బాలవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసితుల తరపున న్యాయం జరిగే వరకూ బిజెపి అండగా ఉంటుందని, వారు చేస్తున్న పోరాటం న్యాయమైందని అన్నారు. నిర్వాసితులకు తక్షణమే ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ రూ .25 లక్షలు తక్షణమే ప్రాజెక్టు నిర్వాసితులకు అందజేయాలని కోరారు. ప్రభుత్వం వారికి ఇచ్చిన డిమాండ్లను నెరవేర్చకపోతే బిజెపి పార్టీ రైతుల పక్షాన నిర్వాసితుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తోందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి బుక్క నవీన్, ఓ బి సి మండల అధ్యక్షులు రామకృష్ణ, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు మోహన్ నాయక్, మండల నాయకులు చిన్నపల్లి శివ శంకర్ రెడ్డి, స్థానిక బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# చేవెళ్ల కొనగట్టు శివాలయంలో బ్రహ్మోత్సవాలు

- ఈనెల 16,17,18తేదిల్లో పూజలు
- ఆలయ ధర్మకర్త, చైర్మెన్ సున్నపు వసంతం



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 14)ః ఈనెల 16వ తేదీ ఆదివారం నుండి 18వ తేది మంగళవారం వరకు శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మెన్, ధర్మకర్త సున్నపు వసంతం తెలిపారు. 16వ తేది ఆదివారం నాడు గణపతి పూజ, హోమం, అఖండ దీపారాధన, ధ్వజరోహనం, శివుడికి రుద్రాభిషేకం, భ్రమరాంబ అమ్మవారికి కుంకుమార్చన, మంగళహారతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్నదాన, తీర్థ ప్రసాదాలు, అలాగే రాత్రి వివిధ గ్రామాల భజన మండలి భక్తులచే భజన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు వివరించారు. రెండవ రోజు 17న సోమవారం నాడు పునఃపూజ, రుద్రాభిషేకం, సహస్ర బిల్వార్చన, అమ్మవారికి సహస్ర పుష్పార్చన, రుద్రహోమం, పూర్ణహుతి, మంగళహారతి, అన్నదానం, తీర్థప్రసాదాలు, రాత్రి భజన కార్యక్రమాలు జరగనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మూడవ రోజు మంగళవారం పునఃపూజ, స్వామి వారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, భక్తులకు వేద ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు, అన్నదానం కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. అదే రాత్రి భజన మండలి వారిచే ప్రత్యేక భజన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి వారి వార్షికోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి,అమ్మవార్ల ఆశీస్సులకు పాత్రులు కాగలరని కొనగట్టు శివాలయం ఆలయ చైర్మెన్, ధర్మకర్త సున్నపు వసంతం కోరారు.



**కొనగట్టు శివాలయం ఆలయ చరిత్ర**

సృష్టి, స్థితి, లయ కారకుడు శివుడు. శ్రీభ్రమరాంబ సమేత మల్లిఖార్జునస్వామి దేవస్థానం, శ్రీకొనగట్టు క్షేత్రం మన చేవెళ్లలో చాలా పురాతనమైనది. పూర్వం ఈ స్థలంలో మునులు తపస్సు చేస్తుండేవారని ప్రతీతి. ఒకా నొకనాడు శివభక్తుడైన సున్నపు వెంకటయ్యకు పరమశివుడు కలలో వచ్చి చేవెళ్ల పట్టణానికి ఈశాన్యదిశలో ఉన్న కొనగట్టుపై నంది పాదాలు ఉన్నాయని, రెండు నంది పాదాలు కొనగట్టు క్షేత్రంపై ఉండగా మిగతా రెండు పాదాలు శ్రీశైల పర్వతంపై ఉన్నాయని చెప్పాడట. నంది పాదాలు ఉన్న రాతిబండపై(పీఠంపై) శివలింగాన్ని ప్రతిష్ట చేయమని సెలవిచ్చాడట. శ్రీశైల క్షేత్రానికి ఎంత విశిష్టత ఉందో ఈ కొనగట్టు క్షేత్రానికి అంతే విశిష్టత ఉందని చెప్పాడట.

దీంతో ఆ శివభక్తుడు ప్రొద్దునే లేచి స్నానం ఆచరించి కొనగట్టుపై నంది పాదాలు వెదకటం ప్రారంభించాడట. నంది పాదాలు వెతుకటంతో పెద్ద రాతిబండ నాలుగుమూలలు సమానంగా ఉన్న పీఠంపై నందిపాదాలు దర్శనమిచ్చాయట. దీంతో శివభక్తుడు తన స్నేహితులకు, గ్రామస్తులకు జరిగిన విషయమంత చెప్పాడట. అందరూ కలిసి మళ్లీ కొనగట్టు క్షేత్రానికి వెళ్లి అక్కడ జెండా పాతి శివలింగంను ప్రతిష్ఠించమని శివభక్తునికి చెప్పడంతో అందరి సహాయ సహకారాలతో ఆ పరమశివుడి విగ్రహాన్ని ప్రతిష్టింపచేశారని చరిత్ర చెప్తుతుంది. ఆనాటి నుండి నేటి వరకు శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జునస్వామి కోరిమొక్కిన భక్తులకు కొంగుబంగారమై కోర్కెలను తీర్చుతున్నాడని భక్తుల నమ్మకం.

**ఆహ్లాదకర వాతావరణంలో కొండపైన కొనగట్టు శివాలయం....**

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల కొనగట్టు శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి దేవాలయం మండల కేంద్రానికి అత్యంత సమీపంలో ఉంది. ఇక్కడ స్వామి అమ్మవారిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తులు ఎల్లప్పుడు విశ్వసిస్తారు. కొనగట్టు ఆలయ ప్రాంగణంలో దాతల సహకారంతో ఆలయ కమిటీ వారు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. పచ్చని చెట్లతో చల్లని గాలి మంచి వాతావరణం నెలకొంది. ప్రతి సంవత్సరం కూడా పలు కొత్త నిర్మాణ కార్యక్రమాలు చేపట్టి అలాగే భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ఆలయ కమిటీ విశేష కృషి చేస్తోంది. నూతనంగా గోశాలను కూడా ఏర్పాటు చేశారు. భవిష్యత్తులో కూడా ఆలయ అభివృద్ధి మరింత భక్తుల సౌకర్యార్థం జరుగుతుందని ఆలయ ధర్మకర్త, చైర్మెన్ సున్నపు వసంత పేర్కొన్నారు.

# నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

**-సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రామస్వామి**



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 14)ః గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రామస్వామి డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... చేవెళ్లలోని సర్వే నెం.75లో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని, గుడిసెలు వేసుకుని రెండేళ్లుగా పోరాటం చేస్తున్న పేదలకు ఇళ్ల పట్టాలిచ్చి న్యాయం చేయాలన్నారు. పేదల పక్షాన సీపీఐ నిరంతరం పోరాడుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభులింగం, జిల్లా కౌన్సిల్ సభ్యులు సుధాకర్‌గౌడ్, బీకేఎంయూ జిల్లా అధ్యక్షులు అంజయ్య, చేవెళ్ల సహాయ కార్యదర్శి మక్బుల్, ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల, నాయకులు జంగయ్య, లలితమ్మ, శివ, బాబురావు, సుగుణమ్మ, రామాదేవి, పెంటయ్య, శ్రీకాంత్, యాదగిరి తదితరులు ఉన్నారు.

# యాదవుల జనాభా గణాంకాలు ప్రకటించాలి

**యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శి దామోదర్ యాదవ్**



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 14): రాష్ట్రంలో 50 లక్షల జనాభా ఉన్న యాదవులను తెలంగాణ ప్రభుత్వం కావాలనే తక్కువ సంఖ్యలో చూపేలా ప్రయత్నించిందని యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శి దామోదర్ యాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే తెలంగాణ లోని యాదవ కులాలకు చెందిన వారి జనాబా సంఖ్యను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో అగ్రకులాల జనాభా తక్కువ ఉన్న రాష్ట్ర ఏదైనా ఉందంటే అది తెలంగాణ రాష్ట్రం ఒక్కటేనని అన్నారు. పాలకులు అగ్రకులాలకు చెందిన వారు కావడంలోనే యాదవులను అనగదొక్కాలనే కుట్ర చేస్తుందన్నారు. జనాబా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీసిల సంఖ్యను తక్కువగా చూపించి వారి రాజకీయ హక్కును కాలరాసే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ సమావేశంలో యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజన్ యాదవ్, నాయకులు తిరుమలేశ్ యాదవ్, చెన్నకేశవులు యాదవ్, నర్సింగ్ యాదవ్, సాయికుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# బీజేఎంసీలో విపరీతంగా పెరిగిన దోమలు..!

## సాయంత్రం ఆరు గంటలయ్యిందంటే చాలు భారీ సంఖ్యలో విజృంభిస్తున్న దోమలు

- అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు
- ఫాగింగ్, దోమల నియంత్రణ చర్యలను ముమ్మరం చేయాలి

**-గండిపేట మండల యూత్‌కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భోగాల శ్రీకాంత్**

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 14) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో దోమల విజృంభణ వికృతరూపం దాల్చింది. కార్పోరేషన్‌లో సాయంత్రం 6 గంటలు అయ్యిందంటే చాలు దోమలు బస్తీలపై దాడులకు దిగుతున్నాయి. ఒక్క సారిగా కుప్పలు తెప్పలుగా దోమలు విజృంభిస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాటి భారీ నుంచి ప్రజలు తప్పించుకోవడానికి పడే కష్టాలు అన్ని ఇన్ని కావు. మూసీ పరివాహక ప్రాంతం కాబట్టి దోమలు ఎక్కువగా ఉండే అవకాశం ఉందనుకుంటే ప్రతి సంవత్సరం దోమలు ఇలానే రావాలి కానీ ఈ యేడాది మాత్రమే దోమలు విపరీతంగా పెరిగిపోయాయని ప్రజలు అంటున్నారు. ఎండలు ప్రారంభమవుతున్నాయని అనుకుంటే ప్రతి సంవత్సరం ఎండలు ఇలానే ఉంటాయని స్థానికులు తెలుపుతున్నారు. దోమల నివారణకు అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఈ మేరకు కార్పోరేషన్ అధికారులు కృషి చేయాలని ప్రజలు తెలుపుతున్నారు. దోమల నుంచి ఉపశమనం పొందడానికి విషపూరితమైన కాయిల్, ఆగర్‌బత్తిలను దోమల నివారణ కోసం వాడుతున్నారు. చిన్నారులు, వృద్ధులు, శ్వాసకోస వ్యాధుల భారీన పడే అవకాశం ఉందని వైద్యులు తెలుపుతున్నారు. ఇలా అనారోగ్యాల పాలవుతున్నామని తెలిసి కూడా ఏమీ చేయలేని పరిస్థితిలో ప్రజలు వాటి నివారణకు విషపూరితమైన ఆగర్‌బత్తిలను వాడాల్సి వస్తుంది. కార్పోరేషన్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కూడా దోమలు పెరుగుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్పోరేషన్‌లో దోమలు తీవ్ర స్థాయిలో విజృంభిస్తున్నప్పటికీ వాటి నివారణలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు తెలుపుతున్నారు. దోమల నివారణకు కనీస చర్యలు తీసుకోవడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సమయాల్లో ఫాగింగ్ పరికరాలను పెంచి వీధుల్లో విస్తృత స్థాయిలో ఫాగింగ్ చేస్తే కొద్దిగా ఉపశమనం ఉంటుందని స్థానికులు కోరుతున్నారు.

**దోమల నివారణకు చర్యలు చేపట్టాలి**

**- గండిపేట మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భోగాల శ్రీకాంత్**



కార్పోరేషన్ పరిధిలో ఈ ఏడాది దోమలు విపరీతంగా పెరిగిపోయాయి. దీంతో అడుగు తీసి బయట పెట్టాలంటే భయమేస్తుంది. సాయంత్రం ఆరు గంటల ప్రారంభమయ్యే దోమల తాకిడి తెల్లవార్లు ఇబ్బంది పడాల్సి వస్తుంది. అధికారులు ఎప్పటికప్పుడు ఫాగింగ్ చేపట్టి దోమల నివారణకు చర్యలు తీసుకుంటే దోమలను ఎంతో కొంత అదుపు చేయవచ్చు. లేదంటే ప్రజలు విషజ్వరాల భారీన పడి ప్రాణాలు పోగొట్టుకునే అవకాశాలు లేకపోలేదన్నారు.

# శెట్టిపల్లిలో జోరుగా ఫిల్టర్ ఇసుక తయారీ



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 14): ఆమనగల్లు మండలంలోని శెట్టిపల్లి గ్రామంలో జోరుగా ఫిల్టర్ ఇసుక తయారు చేస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపించారు. కొందరు వ్యక్తులు ఫిల్టర్ ను ఏర్పాటు చేసి రాత్రి వేళల్లో అక్రమంగా మట్టిని తరలించి నీటితో కడిగి యదేచ్ఛగా ఇసుక రవాణా చేస్తున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వం అక్రమ ఇసుక తయారీ, రవాణాపై నిషేధం విధించిన వాటిని పట్టించుకోకుండా అక్రమార్కులు యదేచ్ఛగా తయారీకి పాల్పడుతు వేలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారని వారు పేర్కొన్నారు. ఫిల్టర్ ఇసుక వినియోగించి ఇండ్ల నిర్మాణం చేపడితే కొన్ని నెలల్లోనే ఇండ్లకు పగుళ్లు వచ్చి నష్టం వాటిల్లు తుందని వారు వివరించారు. రాత్రివేళలో ఎలాంటి అనుమతులు లేకుండా పంట పొలాలలో మట్టి తరలించడం తో పొలాలు గుంతలుగా మారి సేద్యానికి ఇబ్బందిగా మారుతుందని వారు చెప్పారు. ఈ విషయంపై అధికారులు స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# తండ్రి అదృశ్యంపై కొడుకు ఫిర్యాదు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14):తండ్రి అదృశ్యంపై కొడుకు పోలీసులకు ఫిర్యాదు చేసిన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. మహేశ్వరం మండలం, రావిరాల గ్రామం, దేవేంద్ర నగర్ కాలనీకి చెందిన చెల్ల సురేష్, అతని భార్య రోజువారి పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అతని తండ్రి చెల్ల కృష్ణ(56) ఇంట్లోనే ఉంటున్నాడు. అయితే ఈనెల 6న ఉదయం 8:30 గంటలకు చెల్ల సురేష్, అతని భార్య పనికి వెళ్లి, సాయంత్రం 6:30 గంటలకు ఇంటికి తిరిగివచ్చారు. ఆ సమయంలో అతని తండ్రి చెల్ల కృష్ణ ఇంట్లో కనిపించలేదు. అతని తండ్రి గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో ఉన్న బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో సురేష్ పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతంలో కూడా అతని తండ్రి కొన్నిసార్లు సమాచారం లేకుండా, ఇంటి నుండి వెళ్లిపోయి రెండు, మూడు రోజుల తర్వాత తిరిగి ఇంటికి వచ్చేవాడని పోలీసులకు ఫిర్యాదులో పేర్కొన్నాడు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తొలి దళిత ముఖ్యమంత్రికి ఘన నివాళులు



**జడ్చర్ల మేజర్ న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తొలి దళిత ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య 104 వ జయంతిని సమత సైనిక్ దళ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. జడ్చర్ల పట్టణం సిగ్నల్ గడ్డపై గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద సంజీవయ్య చిత్రపటానికి గురువారం వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసేవకుడు కొప్పుల మధు, మహబూబనగర్ జిల్లా సమతా సైనిక్ దళ్ అధ్యక్షులు కోడిగంటి నంద,ఉపాధ్యక్షులు మంగునూరి రాము మాట్లాడుతూ భారత దేశంలో తొలి దళిత ముఖ్యమంత్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 2వ ముఖ్యమంత్రిగా దామోదర సంజీవయ్య చేసిన సేవలు అమోఘమని అన్నారు. వృద్ధాప్య , వితంతు పింఛను, అవినీతి నిరోధక శాఖ, కార్మికుల బోనస్, ఇ ఎస్ ఐ ఆసుపత్రి, నిరుపేదలకీ ఇళ్ల స్థలాలు, 6లక్షల ఎకరాల ప్రభుత్వ భూ పంపిణీ లాంటి పథకాల అమలు ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. దేశంలో 4 సార్లు కేంద్రమంత్రిగా, 2సార్లు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులుగా పనిచేసి కూడా సొంతఇల్లు సంపాదించుకోలేక పోయిన నిస్వార్థ ప్రజా నాయకుడని కొనియాడారు. ఆయన జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు.

## మహిళా జడ్జీపై దాడిని ఖండించిన అడ్వకేట్ల సంఘం



**కోస్గి మేజర్ న్యూస్** హైదరాబాద్ ఎల్బీనగర్ లోని రంగారెడ్డి జిల్లా కోర్టు హాలులో మహిళా జడ్జీపై దాడి చేసిన నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని అడ్వకేట్ల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం కోస్గి మున్సిఫ్ కోర్టు న్యాయవాదులు జడ్జి పై జరిగిన దాడికి నిరసనగా విధులను బహిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ప్న్యాయమూర్తులకు, న్యాయవాదులకే రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. భద్రతా వైఫల్యం కారణంగానే నేడు న్యాయమూర్తులపై, న్యాయవాదులపై దాడులు జరుగుతున్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి అడ్వకేట్ రక్షణ చట్టంని తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శకనప్ప, సంతోష్ నాయక్, రాజలింగం, భీమేష్, ఫర్వీన్ బేగం, రాజారెడ్డి, తాజ్ ఖాన్ తదితరులు ఉన్నారు.

## లైంగిక వేధింపులపై అవగాహన




**పాలమూరు మేజర్ న్యూస్ :** జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి డి. ఇందిర ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని చిల్డ్రన్ హెూం, స్టేట్ హెూమ్, శిశుగృహలను సందర్శించారు. బాల బాలికలకు కల్పిస్తున్న వసతులను ఆమె పరిశీలించారు. అంగన్వాడి వర్కర్స్‌లకు పని చేయు ప్రదేశంలో లైంగిక వేదింపుల పై న్యాయ అవగాహన కల్పించారు.మహిళలు పని చేయు కార్యాలయంలో లైంగిక వేదింపులు నుండి రక్షణ కల్పించేందుకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయని వివరించారు.

## ఆగి ఉన్న లారీని ఢీ కొన్న బైక్ : ఒకరు మృతి



**కృష్ణ మేజర్ న్యూస్ :** ఆగి ఉన్న లారీని ద్విచక్ర వాహనంతో ఢీకొట్టిన ఘటన మండలంలోని హిందూపూర్ సమీపంలోని 150 జాతీయ రహదారి పై శుక్రవారం ఉదయం జరిగింది. ఎస్సై నవీద్ తెలిపిన వివరాల ప్రకారం గుడేబల్లూర్ గ్రామానికి చెందిన మహేష్ (40), వదిన అయినా మహాదేవి (50), తన బైక్ పై గుడేబల్లూర్ నుంచి కృష్ణ కు వెళ్తుండగా, హిందూపూర్ శివారులో నిర్లక్ష్యంగా రోడ్డు మీద ఆపి ఉన్న లారీని వెనకనుంచి బైక్ ఢీ కొట్టిడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా వారిని రాయచూర్ రీమ్స్ ఆసుపత్రికి తరలిస్తుండగా మహాదేవి మరణించిందని,మరోక వ్యక్తి చికిత్స పొందుతున్నారన్నారు. మృతిరాలి కుమారుడు తిమ్మప్ప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవీద్ తెలిపారు.

## విధులను బహిష్కరించి నిరసన తెలిపిన జిల్లా న్యాయవాదులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** రంగారెడ్డి జిల్లా కోర్టులో అదనపు న్యాయమూర్తిగా విధులు నిర్వహిస్తున్న హరీష పై దాడి చేయడం హేయమైన చర్య అని జరిగిన దాడిని ఖండిస్తూ శుక్రవారము రోజు న్యాయవాద విధులను బహిష్కరిస్తూ నారాయణపేట జిల్లా కోర్టులో నిరసన కార్యక్రమం చేపట్టారు. న్యాయవాదులు మాట్లాడుతూ జిల్లా జడ్జి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ఈ సంఘటన న్యాయవ్యవస్థ సభ్యులలో అభద్రత వాతావరణాన్ని సృష్టించింది అన్నారు.ముద్దాయిల పట్ల ముందస్తుగా సమాచారం తీసుకొని కోర్టులోకి అనుమతించాలని కోరారు దాడికి పాల్పడిన వ్యక్తిబిపై తక్షణమే కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాంటి సంఘటనలను పునరావృతం కాకుండా బలమైన చర్య తీసుకునే అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇట్టి కార్యక్రమంలో నారాయణపేట జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు దామోదర్ గౌడ్, ఉపాదక్షులు నందు నమాజి, జనరల్ సెక్రెటరీ చెన్నారెడ్డి, భీమ్ రెడ్డి, లక్ష్మీపతి గాడ్ , నారాయణ ,నర్సింలు, వినోద్ బార్ సభ్యులు జిల్లా న్యాయవాదులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను కలిసిన వనపర్తి జిల్లా అధ్యక్షుడు విజయ్ యాదవ్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను శుక్రవారం హైదరాబాద్లోని క్యూ న్యూస్ కార్యాలయంలో వనపర్తి జిల్లా అధ్యక్షుడు విజయ్ యాదవ్ కలిశారు.. రాష్ట్రవ్యాప్తంగా బీసీల జన గణన విషయంలో తీన్మార్ మల్లన్న తో కలిసి చర్చించినట్లు విజయ్ యాదవ్ తెలిపారు ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ జనాభా లో సగానికి పైగా ఉన్న బీసీలు గతంలో నిర్వహించిన బీసీ కులగణాన లో పాల్గొనలేదని అన్ని జిల్లాల్లో గ్రామాల్లో బీసీలందరూ ఈసారి రెండో విడతలో నిర్వహించే కుల గణన లో పాల్గొని నమోదు చేయించుకోవాలని ఆయన టీం సభ్యులకు సూచించారు.. ఈ బీటీలో బీసీ సంఘం నాయకులు ఒట్టే జానయ్య యాదవ్ అలాగే తీన్మార్ మల్లన్న టీం వనపర్తి జిల్లా అధ్యక్షులు విజయ్ యాదవ్. సూర్యారావు బీసీ టైమ్స్. వడ్డెర సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ దాసర్ల వెంకటస్వామి శ్రీనివాస్ చరణ్ రాజు వరుణ్ కిరణ్ రవి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రినీ కలిసిన జిల్లా ఆర్టిప నెంబర్ వినోద్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్న్యూస్:** రాష్ట్ర రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులనుపోషల్ రాజేష్ ముదిరాజ్ జిల్లా ఆర్టిపె మెంబర్ కలిసి సన్మానించరు అదేవిధంగా జిల్లా ఆర్టిఏ మెంబర్ గా పదోన్నతి పొందిన జిల్లాల ఆర్టీఏ మెంబర్లను రవాణా శాఖ మంత్రి వాళ్ళందరినీ సన్మానించడం జరిగింది అనంతరం మంత్రితో గంట సమయం జిల్లా విధివిధానాల గురించి చర్చించడం జరిగింది నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పరిణికా రెడ్డి ఆదేశాల మేరకుజిల్లా యొక్క ఆర్టీవో ఆఫీస్ భవన నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని కోరారు అదేవిధంగా మంత్రి రోడ్డు భద్రతను కాపాడు కుంటూ ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తన వంతు కృషి చేయాలని జిల్లాలో రవాణా శాఖ సంబంధించిన ఎలాంటి సమస్యలైనా తమ దృష్టికి తీసుకురావాలని అలాగే జిల్లా ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు తేవడానికి తన వంతు కృషి చేయాలని వారు అదేశించినట్లు వారు తెలిపారు

## శుభకార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి

**మిడ్జిల్ మేజర్న్యూస్:** మిడ్జిల్ మండల కేంద్రం మున్ననూర్ గ్రామంలో బిఆర్‌యస్ నాయకులు కుంభం జైపాల్ రెడ్డి నూతన గృహప్రవేశం కార్యక్రమం లో పాల్గొన్న మాజీ మంత్రి వర్యులు డాక్టర్ సి.లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ బరిగెల సుదర్శన్, మాజీ జడ్పీటీసీ శశిరేఖ బాలు, మండల పార్టీ అధ్యక్షులు పాండు యాదవ్, బి.ఆర్. యస్ జిల్లా నాయకులు సుధా బాల్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, మండల నాయకులు జగన్ గౌడ్, కమ్మరి నవీన్ చారి, రెనయ్య, శ్రీశైలం యాదవ్, బాల్ రాజు, శ్రీశైలం, యాదయ్య, నర్సింహా, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక సంగమం మహాకుంభమేళ సంబరం - అమర్ కుమార్ దీక్షిత్, గురుప్రసాద్,



**కృష్ణ మేజర్ న్యూస్ :** వేదం వికసించిన నేల భారత గడ్డ , సనాతన సాంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు పెట్టింది పేరుగా ఔన్నత్యాన్ని మరింత చాటుతూ నిర్వహించే ఆధ్యాత్మిక సంగమం మహా కుంభమేళా సంబరం అని అమర్ కుమార్ దీక్షిత్, గురుప్రసాద్ అన్నారు. శుక్రవారం కృష్ణా మండలం నుంచి మహిళలు, పెద్దలు, యువకులు, చిన్నారులు దాదాపు 80 మంది మహా కుంభమేళ తీర్థయాత్రకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక, భక్తి శాంతి, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు,పవిత్రతకు ప్రతీక ఈ సంగమ పుణ్యక్షేత్రం అన్నారు. 144 సంవత్సరాలకు ఒక్కసారి వచ్చే మహా కుంభమేళా గంగా, యమునా ,సరస్వతి నదుల ప్రయాగ్ రాజ్ లో ఒకటిగా కలిసే త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించడం పూర్వజన్మ సుకృతమన్నారు. త్రివేణి సంగమంలో స్నానం చేస్తే పాపాలు తొలగిపోయి మోక్షం లభిస్తుందని భక్తులు విశ్వసిస్తారన్నారు. సాధారణంగా ప్రతి ఆరు సంవత్సరాలకోసారి అర్థ కుంభమేళా, 12 సంవత్సరాలకోసారి కుంభమేళా నిర్వహిస్తారని, బయలుదేరిన వారిలో రాధమహదేవ్ ,చెన్నప్ప శంకరప్ప,సంగప్ప, శక్తి సింగ్, కిష్టప్ప, నాగ, తాయప్ప గౌడ, రాకేష్, మంజు, మహిళలు, పెద్దలు, యువకులు, చిన్నారులు తదితరులు ఉన్నారు.

## మహాకుంభమేళలో స్నానాలు ఎన్నో జన్మల పుణ్యఫలం



**కోస్గి మేజర్ న్యూస్:** సనాతన సాంస్కృతి సాంప్రదాయాలకు పుట్టిలైన భారతదేశంలో కొనసాగుతున్న మహాకుంభ మేళాలో కోస్గి వాసులు పుణ్యస్నానాలు ఆచరించారు. మంగళ వారం కోస్గి పట్టణం నుండి సుమారు 15మందితో మహాకుంభమేల జరుగుతున్న ప్రయాగ్ రాజ్‌కు తరలివెళ్లారు.శివస్వాములు భ్రమరాంబ, శరణు దంపతుల ఆధ్వర్యంలో బృందంగా ప్రయాగ్ రాజ్ లో పుణ్యస్నానాలు ఆచరించారు. త్రివేణి సంగమంలో స్నానం చేస్తే పాపాలు తొలగిపోయి మోక్షం లభిస్తుందని భక్తులు విశ్వసిస్తారన్నారు. సాధారణంగా ప్రతి ఆరు సంవత్సరాలకోసారి అర్థ కుంభమేళా , 12 సంవత్సరాలకోసారి కుంభమేళా నిర్వహిస్తారని, ఈ 144 సంవత్సరాలకోసారి వచ్చే మహ కుంభమేళాకు ఎంతో విశిష్టత ఉన్నదని, సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించడం ద్వారా ఆత్మ శుద్ధి అవుతుందని, పాపాల నుంచి విముక్తి పొంది మోక్షం లభిస్తుందని భక్తులు విశ్వాసం అన్నారు. బయలుదేరిన వారిలో లక్ష్మీనారాయణ,స్వర్ణ,శివలీల చంద్రశేఖర్, శ్రీలత, లాలప్ప, సులోచన, వెంకటయ్య తదితరులున్నారు.

## అమరులైన వీర జవాన్లకు నివాళులు



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న పారుపల్లి గ్రామపంచాయతీ లోని శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్‌లో శుక్రవారం నాడు ఆరు సంవత్సరాల క్రితం పూల్వమ ఉగ్రవాదుల దాడులో అమరులైన వీరజవాన్లకు ఉపాధ్యాయులు, విద్యార్థులు నివాళులు అర్పించారు. వీరజవాన్లు దేశానికి అందించిన సేవలు ప్రశంసనీయమని వారు తెలియజేశారు. శ్వేతా విద్యామందిర్ హైస్కూల్ చైర్మన్ నరేందర్ జి, ప్రధానోపాధ్యాయురాలు సహారా, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం కొన్నూరు గ్రామం




జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో ఫిబ్రవరి 14 పుల్వామా ఉగ్ర దాడిలో దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన ఆర్మీ జవాన్లకు ఘన నివాళులర్పించిన విద్యార్థులు ఉపాధ్యాయులు యువజన సంఘం సభ్యులు జై జవాన్ జై కిసాన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగరాజు, ఉపాధ్యాయులు, ఫ్రెండ్స్ యువజన సంఘం సభ్యులు గేమ్స్ సెక్రటరీ మహేష్ ఆర్మీ పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** మండలంలోని మైసమ్మకుంట తాండ నుండి కేశ్యా నాయక్ తాండ వరకు 90 లక్షలతో బీటీ రోడ్డు అభివృద్ధి కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,యువ నాయకులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులో పేర్లు తొలగింపుకు దరఖాస్తు చేసుకోండి : తహసిల్దార్ కె,ఎల్లన్న



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్ :** రేషన్ కార్డులలో పేర్లు తొలగింపుకు దరఖాస్తు చేసుకోవాలని తహసిల్దార్ కె ఎల్లన్న కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీ లో భాగంగా మండలంలోని మహిళలు వివాహం చేసుకొని వెళ్లినవారు తమ తల్లిదండ్రుల రేషన్ కార్డులో పేరు ఉన్నట్లయితే వాటిని తొలగించుకునే అవకాశం ఉందన్నారు. మండలంలో ఆయా గ్రామాల్లోని ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగం పొందిన వ్యక్తులు తమ తల్లిదండ్రులను తెల్ల రేషన్ కార్డులో పేరు ఉన్నట్లయితే వెంటనే తొలగించుకునేందుకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు రేషన్ కార్డులో పేర్లు తొలగించుకోవాలని లేనిపక్షంలో వారిపై సీసీ యాక్ట్- 55 కింద రేషన్ బియ్యం రికవరీ చేస్తూనే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మండల ప్రజలు రేషన్ కార్డులో పేర్లతో తొలగింపుగాను మండల తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కొత్తగా పెళ్లయిన మహిళలు మరియు తమ పిల్లల పేర్లను చేర్చుకునేందుకు మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

## రాహుల్ గాంధీ ది ఏ కులం...?

### - ప్రధాని పై పిచ్చి కూతలు మానుకో రేవంత్...
### - బీసీ లపై కుట్ర పన్నడం.. కుల గణన సర్వే తప్పుల తడక...
### - కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే బీసీలపై కుట్ర పునుకోడం కులాల వారిగా విడదీయడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని గట్టుకున్నారని కుల గణన పేరుతో ప్రజాధనాన్ని వృధా చేస్తూ దాదాపు 160 కోట్లు మాయ మైపో యాయని తీవ్రస్థాయిలో ముఖ్యమం త్రి పై కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ ఆగ్ర హం వ్యక్తం చేశారు. శుక్రవారం రోజు కులగణనపై ముఖ్యమంత్రి బీసీ కులాల ప్రజెంటేషన్ చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పై అనుచిత వాక్యాలు చేయడం సరికాదంటూ మండి పడ్డారు. తెలంగాణ క్యాబినెట్ లో ఎంత మందికి బీసీలకు స్థానం కల్పించారో చెప్పాలి అని అన్నారు. బీసీ లపై మొసలి కన్నీరు కారుస్తున్న ముఖ్యమంత్రి కి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న జాతీయ స్థాయి నాయకుడు రాహుల్ గాంధీ ది ఏ కులము అనేది చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో మూడు సార్లు దరఖాస్తు చేసుకున్న కొలిక్కిరాని కుల గణన సర్వే ప్రజాధనాన్ని వృధా చేయడమే తప్ప పాలన చేతకాని ముఖ్యమంత్రి అన్నారు. కుల గణన సర్వే మొత్తం తప్పుల తడక అని అన్నారు. ఇతర కులాలను తెచ్చి బీసీ కులంలో కలపడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. గత ప్రభుత్వం చేపట్టిన సమగ్రకుల సర్వేలో బీసీలు 53 శాతం ఉంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో 42 శాతంగా దొంగ సర్వేలు చూపిస్తూ ప్రతి సంవత్సరం జనాభా పెరుగుతుంటే పది ఏళ్లలో బీసీ కులాల శాతం తగ్గింపు చేసి బీసీల పై కుట్ర చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పినట్టు స్థానిక ఎన్నికల్లో 42శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించి ఎన్నికలకు వెళ్లాలని లేనియె డల బీసీలఆగ్రహానికి గురికాక తప్పదని కాంగ్రెస్ ప్రభుత్వనికి హెచ్చరించారు.

## యువతి అదృశ్యం



**నవాబుపేట్‌మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని కారుకొండ గ్రామానికి చెందిన అల్ల సుస్మిత అదృశ్యమైన సంఘట నపై కేసు నమోదు చేశామని ఎస్సై విక్రమ్ తెలిపారు. ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం కారుకొండ గ్రామానికి చెందిన అల్ల కృష్ణారెడ్డి పెద్ద కూతురు అల్ల సుస్మిత(20)విద్యార్థిని శుక్రవారం ఉదయం 4గంటల నుండి కనిపించడం లేదని,ఇరుగుపొరుగు వారిని, బంధువులను ఫోన్ ద్వారా అడిగిన సుస్మిత ఆచూకీ లభించనందున, తండ్రి కృష్ణారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కుచ్చుకుల రాజేష్ రెడ్డి





**తెలకపల్లి మేజర్ న్యూస్:** ప్రజా పాలనలోని గ్రామాల అభివృద్ధి అని ఎమ్మెల్యే కుచుకుల రాజేష్ రెడ్డి అన్నారు. తెల్కపల్లి మండలం పరిధిలోని కమ్మారెడ్డిపల్లి గ్రామం లో నూతనంగా మంజూరు అయిన సీసీ రోడ్ల పనులు ప్రారంభించిన నాడు అనంతరం అమ్మరెడ్డి పల్లి గ్రామంలో అసంతృప్తిగా ఉన్న పాఠశాల భవనాన్ని పరిశీలించి ఎమ్మెల్యే కుచ్‌కుల రాజేష్ రెడ్డి సంబంధిం తా అధికారులతో మాట్లాడడం జరిగింది వీలైనంత తొందరగా పాఠశాల భవనం పూర్తయ్యేలా చేపట్టాలని ఆదేశించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బండ పర్వతాలు సింగల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, మాజీ జడ్పిటిసి సుమిత్ర మాజీ సర్పంచ్ సూర్య బాల గౌడ్ కాంగ్రెస్ యువ నాయకులు మల్లేష్ గౌడ్ రాజు కిరణ్ ఎల్లస్వామి బొప్పల్లి మల్ల చారి బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో విద్యార్థులకు ప్రేరణ కలిగించే విధంగా చిత్రలేఖనం వేయించాలి

### - తల్లిదండ్రుల ఆశయ సాధనకు విద్యార్థులు కృషి చేయాలి - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి






**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్ :** వనపర్తి పట్టణం లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు అందమైన చిత్రలేఖనం చేయించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విద్యార్థులు ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాలలో ఉంటూ జ్ఞానాన్ని ఆర్జిస్తు తమ ఆశయ సాధన కోసం కృషి చేస్తుంటారు. అలాంటి పవిత్రమైన ప్రదేశాన్ని పిల్లల ఆశయాలకు అనుగుణంగా వారికి కొత్త ఆలోచనలు, ప్రేరణ కలిగించే విధంగా అందమైన చిత్రలేఖనం చేయించాలి అనుకున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ హైదారాబాద్ లో ఉండే విజయ్ స్వాతి తో మాట్లాడి అందమైన చిత్ర లేఖనం చేయించారు. అదే విధంగా ప్రభుత్వ వైద్య శాలకు వచ్చే రోగులకు పరిసరాలు అందంగా కనిపించేందుకు వైద్య శాలకు, అదేవిధంగా మెడికల్ కళాశాలకు సైతం ప్రేరణాత్మక చిత్ర లేఖనం చేయిస్తున్నారు. ఇది మన వనపర్తి జిల్లాకు చిరస్మరణీయం లాంటివి.

## ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలి - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్ :** ప్రజలకు నాణ్యమైన విద్యుత్ ను అందించాలని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి విద్యుత్ అధికారులను ఆదేశించారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఎమ్మెల్యే ఎస్ఇ ని అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయానికి, ఇంటి అవసరాలకు తగిన విద్యుత్ అందించాలని ఆయన అధికారులకు సూచించారు. మహబూబ్‌నగర్ కు నూతనంగా వచ్చిన ట్రాన్స్ఫార్మర్‌లను వేసవి కాలం రాకముందే ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇ పివి రమేష్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి, షబ్బీర్ అహ్మద్, శ్రీనివాస్ యాదవ్, రాజు గౌడ్, అర్షద్ అలి, డిఇ (టి) నవీన్ కుమార్, డిఇ (ఓ) లక్ష్మణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పదవీకాలం పొడిగించిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు - డిసిసిబీ అధ్యక్షులు మామిళ్ళ విష్ణువర్ధన్ రెడ్డి



**పాలమూరు మేజర్ న్యూస్:** డిసిసిబి అధ్యక్షులుగా ఆరు నెలల పదవీకాలాన్ని మరో ఆరు నెలలు పొడిగించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ సహాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలకు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా డిసిసిబి అధ్యక్షులు మామిల్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి శుక్రవారం ధన్యవాదాలు తెలియజేశారు. మరో ఆరు నెలలు పొడిగించి రైతులకు సేవ చేసే అవకాశాన్ని వినియోగించుకొని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను ఇంకా బలోపేతం చేసి, కొత్త బ్యాంకులను ఓపెన్ చేసి యూపీఐ మొబైల్ బ్యాంకింగ్ సేవలను తీసుకురావడానికి కృషి చేస్తానన్నారు. బ్యాంకు టర్నోవర్ 2000 కోట్ల రూపాయలకు వరకు తీసుకెళ్లడానికి భవిష్యత్తులో కొత్త పాలసీలను ప్రవేశపెట్టి రైతులకు మరింత బలోపేతం చేయడానికి ప్రయత్నం చేస్తానన్నారు.

## ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### - కలెక్టర్ సిక్త పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్ర వారంనారాయణపేట జిల్లా వ్యవసాయ అధికారుల డైరీనీ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అడిషనల్ కలెక్టర్ బెన్షా ఆలం చేతుల మీదుగా ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారులను అభినందించారు, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి , విజయవంతం చేసినందుకు గాను వారిని జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. శాఖ పరంగా ఏ విధమైన సహకారాన్ని అయిన అందించడానికి ఎల్లపుడు అందుబాటులో ఉంటాను అని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఏడిఏ నగేష్, హైమవతి, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
www.suryaa.com
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, మరికల్, ధన్వాడ, మద్దూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757